# గోదానం

## జీడిగుంట రామచంద్రమూర్తి

జనవరి ఏడొతేది... రాత్రి ఎనిమిది గంటలవేళ...

సింగపూర్ జేవ్స్ స్ట్రీట్‌లో ఆకాశాన్నంటే ఆల్బర్ట్ టవర్స్ ముందు ఎర్రరంగు 'డాట్సన్' కారు వచ్చి ఆగింది. తెల్లటి సఫారీ డ్రెస్‌లో వున్న డాక్టర్ సుందరం కారుదిగి లిఫ్ట్‌వైపు వస్తూంటే వాచ్‌మెన్ 'హిచ్‌కీ' సెల్యూట్ చేశాడు.

అతనివైపు నిరసనగా చూసి 'బాస్టర్డ్' అని మనసులోనే వాడ్ని తిట్టుకుంటూ, విసురుగా లిఫ్ట్‌లోకి నడిచా డు సుందరం... తలుపులు మూసుకున్నాయి.

'రాత్రి జరిగిన సంఘటన బహుశా మర్చిపోయి ఉంటాడు. అందుకే వినయంగా సెల్యూట్ చేశాడు బ్లడీబగ్గర్!' అనుకున్నాడు సుందరం.

గడిచిన రాత్రి, దాదాపు పది గంటలవేళ, విస్కీ అయిపోతే, ఫిలిప్స్‌కి ఫోన్‌చేశాడు తను!... మనిషిని పంపిస్తే 'బ్లాక్‌డాగ్' ఇస్తానన్నాడు ఫిలిప్స్.

ఆ రాత్రి సమయంలో ఆల్బర్ట్ టవర్స్‌లో ఉండేవాళ్లందరికీ హిచ్‌కీ ఒక్కడే దిక్కు... అందుకే 'ఇంటర్‌కం'లో వాడ్ని పిలిచాడు. మూడు నిముషాలు కూడా కాకుండా అతని ముందు నిలబడి ''యస్సార్!'' అన్నాడు హిచ్‌కి.

''అర్జంటుగా విస్కీ కావాలి! అయిదో ఫ్లోర్‌లో ఉన్న ఫిలిప్స్ బ్లాక్‌డాగ్ ఇస్తాడు... తీసుకురా!'' చెప్పాడు సుందరం.

''ఇట్స్ నాట్ మై డ్యూటీ!'' అంటూ ఇంగ్లీషులో బదులుచెప్పి క్షణం నిలబడకుండా వెళ్ళిపోయాడు వాడు.

'పగటిపూట నక్క వినయాలు ఒలకపోస్తాడు... రాత్రిళ్ళు మాత్రం 'లార్డు' ననుకుంటాడు!... అసలు వాడిదేశం ఏమిటో కనుక్కోవాలి!' అనుకున్నాడు సుందరం.

లిఫ్ట్ ఆగిపోయింది... అతని ఆలోచనలూ ఆగిపోయాయి. ఫ్లాట్‌నంబర్ 914 దగ్గరకొచ్చి బజర్ నొక్కాడు. అరక్షణంలో తలుపు తెరుచుకుంది. ఎదురుగా కనిపించిన ఆరేళ్ళ పేలూ 'హాయ్ డాడ్' — అంటూ నవ్వుతూ పలకరించింది.

''హలో బేబీ!'' అంటూ ఆమె బుగ్గ చిదిమి ముద్దు పెట్టుకుని లోపలకు నడిచాడు సుందరం.

''ఏవీ లెటర్స్?'' బట్టలు మార్చుకుంటూ అడిగాడు.

''యా!'' చటుక్కున గుర్తుకొచ్చినదానిలా వెళ్ళి టీవీ కేబినెట్ మీదనున్న కవర్ తెచ్చి తండ్రికి అందించింది పేలూ.

''ఎక్కడ్నుంచీ?'' సుందరం ఉత్తరం చదువుతూంటే డైనింగ్ టేబిల్ మీద డిన్నర్ రెడీ చేస్తూ అడిగింది రమ్య.

''మా నాన్న రాశాడు!''

''ఏవంటారూ?''

''ఏముందీ పాతపాటే!... చదువుతా విను!... 'నాన్నా... సుందరం! క్రితంసారి నేను రాసిన ఉత్తరానికి జవాబు రాయలేదు. మీ అమ్మ నీకోసం బెంగ పెట్టేసుకుంది... రాత్రిళ్ళు కలల్లోకి వస్తున్నావట!... నిన్ను చూడాలని తపించిపోతోందట... సంక్రాంతి పండక్కి కోడల్నీ పాపనీ తీసుకు రావాల్సిందిగా మరీమరీ రాయమంది... ఎలాగో అలా తీరిక చేసుకుని వస్తావ్ కదూ...'



వాడికంటే వయసులో చిన్నపిల్లలు — యూనిఫారం వేసుకుని పుస్తకాలు చేతపట్టుకుని వెడుతూంటే — ఆ పిల్లలవైపు అలాగే అమాయకంగా చూస్తుండి పోతాడు. ఎవరివైనా బూట్లు వెలిసిపోయినట్టుగాకనిపిస్తే, పిలుస్తాడు..

చదవడం ముగించి, ఉత్తరాన్ని టీపాయ్ మీదకు విసిరేసి డైనింగ్ టేబులు ముందు కూర్చున్నాడు సుందరం.


"పోనీ ఓసారి వెళ్ళి రాకూడదూ?"

ఆ ప్రశ్న విని భార్యవైపు వింతగా చూశాడు.

"ఏముందక్కడ?... మురికిలోడ్లూ... ఇరుకుసందులు... అంతేగా!"

"వాటితో మీకేంపని?... మామయ్యగార్నీ అత్తగార్నీ చూసేసి వచ్చేయవచ్చు... పెద్దవాళ్ళు... పైగా మామయ్యగారు ఈ మధ్యనే రిటైరయిపోయారు కూడాను... ఒక్కసారి మీరు కనిపిస్తే తృప్తిగా ఉంటుంది" ప్లేటులో మటన్ ఫ్రై వడ్డిస్తూ చెప్పింది రమ్య.

"నీకు తెలీదు రమ్యా! అక్కడకు వెళ్ళిన దగ్గర్నుంచీ వాళ్ళు నా బ్రెయిన్ తినేస్తారు. 'హాయిగా ఇక్కడే ప్రాక్టీసు



పెట్టుకో — వచ్చినంతే వస్తుందీ — మనకి పదెకరాల మాగాణీ ఉందీ — బోలెడంత పంట వస్తుందీ' అంటూ రికార్డు పెడతాడు నాన్న... అయ్ హేట్ దెయిర్ మెంటాలిటీ" — సుందరం విసుక్కున్నాడు.

రమ్య మరి మాట్లాడలేదు... ...

* * *

జనవరి పన్నెండో తేదీ... ఉదయం పదకొండు గంటలవేళ!

ఏలూరు, పవర్‌పేటలో పార్వతీ నిలయం ముందు సైకిలు దిగేడు పోస్ట్‌మాన్.

వసారాలో వీధి గుమ్మానికి ఎదురుగా వాలుకుర్చీలో కూర్చుని పేపరు చదువుతున్న శివరామయ్య ఎదురుగా వస్తున్న పోస్ట్‌మాన్‌ని చూసి, ఉత్సాహంగా అడిగాడు

"ఉత్తరం ఏమన్నా వచ్చిందా?" అని.

"వచ్చింది సార్!" అంటూ చేతిలో ఉన్న కట్టలోంచి ఓ పొడుగుపాటి కవరులాగి శివరామయ్య చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు పోస్ట్‌మాన్.

ఆ కవర్ని చూడగానే అతనికి వెయ్యేనుగుల బలం వచ్చింది.

"ఏమోయ్! అబ్బాయి ఉత్తరం రాశాడోయ్!" — కవర్ చింపుతూ లోపలకు కేక పెట్టాడు.

"వచ్చిందా! నాకు తెలుసు వస్తుందని!... ఏం రాశాడూ? మన ఉత్తరం అందిందటా? ఇంతకీ కోడల్నీ, పిల్లనీ పండక్కి తీసుకొస్తాట్టా?" ప్రశ్నల వర్షం కురిపిస్తూనే వంటింట్లోంచి వసారాలోకి వచ్చింది పార్వతమ్మ.

అప్పటికే ఉత్తరం చదవడం పూర్తిచేసిన శివరామయ్య నిరాశగా నిట్టూర్చాడు.

"ఏం రాశాడండీ? రావడం కుదరదన్నాడా?" భర్త మనోభావాల్ని చదవడానికి ప్రయత్నిస్తూ బెరుకుగా అడిగింది మళ్ళీ.

"చాలా బిజీగా ఉన్నాట్ట పార్వతీ! తాను వస్తే హాస్పిటల్లో పేషంట్లు సఫరవుతారట... మరోసారి ఎప్పుడైనా వీలు చేసుకొని వస్తాడట... మనకి పండగ శుభాకాంక్షలు తెలియజేశాడు... అంతే!" ఆ మాటలంటుంటే శివరామయ్య కళ్ళు చెమ్మగిల్లాయి.

"బోడి శుభాకాంక్షలు ఎవరిక్కావాలండీ? వాటితో కడుపు నిండిపోతుందా?... అయినా ఎప్పుడో వీలుచేసుకుని వచ్చే బదులు ఆ వీలు ఇప్పుడే చేసుకోవచ్చుగా?... మనల్ని వదిలేసి వెళ్ళి నాలుగేళ్ళు దాటిపోయింది... ఈలోగా మనల్ని చూడాలని ఒక్కసారి కూడా వాడికి అనిపించలేదా?... అసలు మనం బతికుండగా వాడికి తీరుబడి దొరుకుతుందో లేదో..." పార్వతమ్మ గొంతు కూడా గాద్గదికమయింది.

"కడుపుతీపి నీ చేత అలా అనిపిస్తోంది... అంతే!... అక్కడి పరిస్థితులు ఏమిటో, వాడి ఇబ్బందులు ఎలాంటివో నీకూ నాకూ ఏం తెలుస్తాయి చెప్పు?" తనకు తాను సమాధాన పర్చుకునే ధోరణిలో భార్యను ఓదారుస్తున్నట్లుగా అన్నాడు శివరామయ్య.

"ఎరక్కపోయి వాడిచేత ఆ డాక్టరీ చదవించామండీ!... లేకపోతే హాయిగా ఇంటిపట్టునే ఉండి ఆ పొలంపుట్రా చూసుకునేవాడు!" అంటూ వంటింటివైపు వెళ్ళబోయిన పార్వతమ్మ 'అమ్మగోరూ' అన్న పిలుపు విని ఆగిపోయింది.

వీధిగుమ్మం దగ్గర కిష్టిగాడు నిలబడి ఉన్నాడు.

"ఏమిట్రా?" అడిగింది పార్వతమ్మ.

"వణ్ణంలోకి ఏదైనా పచ్చడి ఉంటే పెట్టండమ్మా!"

"అలా కూచో... వస్తాను!" వంటింట్లోకి వెళ్ళి రెండు నిమిషాల్లో తిరిగి వచ్చింది. చిన్న ఆకుముక్కలో పచ్చడీ, గాజుగిన్నెతో పులుసూ తెచ్చి వాడి చేతికిచ్చింది...

ఆశగా వాటివైపు చూసి ఉత్సాహంగా అన్నాడు కిష్టిగాడు

"గోంగూర పచ్చడా అమ్మాగోరూ?... ఇదంటే మాయమ్మ కెంతో ఇష్టం... దీన్ని ఇంటికట్టుకెళ్ళిపోతాన్లెండి..."

వాడి మాటలు వింటూంటే శివరామయ్యకి ఎంతో ముచ్చటేసింది.

కొడుకంటే అలా ఉండాలి!...

'కిష్టిగాడికి తల్లిపట్ల ఎంత ప్రేమో?' అనుకున్నాడు.

వాడికి మహా ఉంటే పన్నెండేళ్ళుంటాయి ... ఎదురుగా రోడ్డుకి అవతల పక్కన — నిద్రగన్నేరు చెట్టు కింద చిన్నగోనె పట్టామీద కూర్చుంటాడు ... పక్కనే విరిగిపోయిన చెక్కపెట్టె ... అందులో రకరకాల తోలుముక్కలు ... మరో పక్కన పాలిష్ డబ్బాలు, బ్రష్షులూ ... పాతజోళ్ళూ! ... చెప్పులు కుట్టడం వాడి వృత్తి ... వాడిది మరీ చిన్నవయసు కావడంచేత, వాడి పనితనం మీద చాలా మందికి నమ్మకం తక్కువ ... అందుకే వాడికి ఎక్కువ పని ఉండదు. ఎప్పుడు చూసినా చిరిగిపోయి, దారాలు వ్రేలాడే కాకీనిక్కరు తోటే

'అసలురంగు' ఏమిటోకూడా తెలియనంతగా మాసిపోయిన బనీనుతోటే కనిపిస్తాడు ... ఒక్కటే కన్ను ... రెండో కన్ను ఎందుకు పోయిందో తెలియదు. నెలల తరబడి తలకు నూనె రాసుకోకపోవడం వల్ల బిరుసెక్కిపోయి దుమ్ము కొట్టుకపోయిన జుట్టుతో — నల్లగా మసిబొగ్గులా ఉంటాడు...

అయినా వాడి ముఖంలో ఏదో ఆకర్షణ ఉంది... వాడినవ్వులో ఏదో విచిత్రమైన అందం ఉంది... ఆ ఆకర్షణా, అందాలే వాడిపట్ల మమకారాన్ని కలిగిస్తాయి...

వసారా గుమ్మంలో — వాలుకుర్చీలో కూర్చుని ఎదురుగా చూస్తే వాడు కనిపిస్తూంటాడు శివరామయ్యకి ... అసలు ఆ కుర్చీలో కూర్చోగానే వాడికోసం ఆయన కళ్ళు వెతుకుతాయి ... రెప్పార్పకుండా వాడినే గమనించాలని పిస్తుంది ఆయనకి ... వాడి చేష్టలు చూస్తుంటే ఒకోసారి నవ్వొస్తుంది ... మరోసారి జాలేస్తుంది. చాలాసార్లు కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూంటాయి...

పొద్దున్న ఎనిమిదయ్యే సరికి అక్కడకు వస్తాడు ... మళ్ళీ చీకటిపడే వరకూ అక్కడే వాడి బతుకు! ... చిన్న సిల్వరు డబ్బాతో ఇంటిదగ్గర్నుంచి అన్నం తెచ్చుకుంటాడు ... అదే రోజంతా వాడి ఆకల్ని తీరుస్తుంది.

వాడికంటే వయసులో చిన్నపిల్లలు యూనిఫాం వేసుకుని పుస్తకాలు చేతబట్టుకుని వెడుతూంటే — ఆ పిల్లలవైపు అలాగే అమాయకంగా చూస్తూండిపోతాడు. వాళ్ళల్లో ఎవరివైనా బూట్లు వెలిసిపోయినట్టుగా కనిపిస్తే వాళ్ళను పిలుస్తాడు ... డబ్బులు లేవంటున్నా సరే వినకుండా ఆ బూట్లు తీసుకుని పాలిష్ చేసి ఇస్తాడు ... వాడికదో సరదా!

పనేం లేనప్పుడు పక్కనున్న చెక్కపెట్టెమీద దరువు కొడుతూ ఈలపాటలు పాడతాడు ... సైకిళ్ళమీద ఎవరైనా కుర్రాళ్ళు వెడుతూంటే పనిగట్టుకుని వాళ్ళని పలుకరిస్తాడు ...

చాలాకాలంగా వాడు అక్కడే ఉంటున్నా శివరామయ్య అంతగా గమనించలేదు ... కానీ రెండేళ్ళ క్రితం ఊరిచివర ఏరు పొంగినపుడు అప్పుడే వాడిపట్ల ఆసక్తి పెరిగింది ఆయనకి ...

అవును...

సరిగ్గా రెండేళ్ళ క్రితం ...!

అప్పటికి రెండ్రోజుల్నుంచీ ఏకధాటిగా కురుస్తోంది వర్షం ... పల్లె ప్రాంతాలన్నీ మోకాటిలోతు నీళ్ళలో మునిగిపోయాయి — 'అస్సాంలో వరదలు ... బొంబాయిలో వర్షాలు ... బంగాళాఖాతంలో వాయుగుండం' — అవే రేడియోలో విశేషాలు.

ఆరోజు రాత్రి...!

వెర్రెత్తిన ఆడది నడిరోడ్డున వీరంగం చేసినట్లు ధారాపాతంగా అడ్డూ అదుపూ లేనట్టుగా కురుస్తోంది వర్షం ... ఈదురుగాలికి పూనకం వచ్చిన మనిషిలా చెట్లకొమ్మలు ఊగిపోతున్నాయి ... ఉత్తరదిక్కున మేఘాల్లోంచి మెరుపుతీగలు, భూమ్యాకాశాల మధ్యదూరాన్ని కొలుస్తున్నాయి ... ప్రకృతిని సవాలుచేస్తూ ఉరుముల్తో పిలిస్తున్నాయి.

సరిగ్గా ఆ సమయంలోనే — తలుపు చప్పుడయింది.

'ఇంత వర్షంలో ఎవరై ఉంటారబ్బా? ...' — అనుకుంటూ వెళ్ళి తలుపు తీశాడు శివరామయ్య ... ఎదురుగా పదేళ్ళ కుర్రాడు, వాడి పక్కనే గోనెపట్టా కప్పుకున్న ఓ నడివయసు ఆడది!

వాళ్ళిద్దరూ వర్షంలో పూర్తిగా తడిసిపోయారు ... పైగా చలిగాలికి వణికిపోతున్నారు ...

"నేనుబాబూ! కిష్టిగాడిని ... ఈ రోడ్డవతల చెప్పులు కుడుతుంటాను" పరిచయం చేసుకున్నాడు వాడు.

"ఏం కావాలి?" అని అడుగుదామను కున్నాడు శివరామయ్య. అంతలో వాడే చెప్పాడు

"ఏరు పొంగింది బాబూ ... మా గుడిసె కొట్టుకుపోయింది ... ఈ రాత్రికి తమరింట్లో ఈ మూల కాస్త చోటిస్తే ...?" భయం భయంగానే అడిగాడు.

శివరామయ్య క్షణం తటపటాయించాడు.

"మా యమ్మకి సుస్తీ బాబూ!... అందుకని దాని ఒక్కదానికీ కూసింత సోటివ్వండి సాలు!... నేనిక్కడే ఈ అరుగుపక్కన కూసుంటాను ... తెల్లారినంక ఎల్పోతాం బాబూ!... మాయమ్మకి సుస్తీ!" ప్రాధేయ పూర్వకంగా అన్నాడు వాడు మళ్ళీ...

తల్లిపట్ల వాడికి గల అభిమానం గమనించేసరికి శివరామయ్యలో పరవశం కలిగింది. అప్పటికే సింగపూర్ వెళ్ళిపోయిన తన కొడుకు సుందరం — ఆ పదేళ్ళ కిష్టిగాడి కళ్ళల్లో కనిపిస్తాడేమోనని ఆశగా వెతికి చూశాడు ...

అదిగో ... అప్పట్నించే వాడిపట్ల శివరామయ్యలో ఆసక్తి పెరిగింది. అప్పుడప్పుడు వాడికి పని లేనపుడు ఇంటికి పిలిచి వాడితో కబుర్లు చెప్పేవాడు ... తాము టిఫిన్ తింటూ వాడిక్కూడా పెట్టేవాడు. అలాంటప్పుడు కూడా శివరామయ్యకి సుందరం మనసున మెదిలేవాడు.

తాము తినగా మిగిలిపోయిన కూరలూ, పచ్చళ్ళూ వాడికి పెట్టేది పార్వతమ్మ. క్రమేపీ ఎవరూ చెప్పకుండానే — ఆ ఇంట్లో ఆ పనీ ఈ పనీ చేయడం ప్రారంభించాడు కిష్టిగాడు ... నూతిలో నీళ్ళు తోడడం, పెరట్లో అరటిచెట్లకి నీళ్ళు పోయడం ... ఉత్తరాలు పోస్టులో వేయడం — ఇలాంటివన్నీ వాడు చేయవలసిందే...

"వాడికో రెండ్రూపాయలిచ్చి — శుభ్రంగా క్షవరం చేయించుకుని రమ్మని చెప్పండి... మీకు పుణ్యం ఉంటుంది... ఆ చింపిరిజుట్టు చూళ్ళేకపోతున్నాం ..." — పులుసూ పచ్చడీ తీసుకుని రోడ్డు దాటుతున్న కిష్టిగాడివైపు చూస్తూ అంది పార్వతమ్మ.


అంతవరకూ వాడి గురించే ఆలోచిస్తున్న శివరామయ్య ఊహల్లోంచి బయటపడి పార్వతమ్మకు చెప్పాడు.

"క్షవరానికి డబ్బుల్లేక మానేశాడను కుంటున్నావా? ... వాడు రోజూ మన దగ్గరే డబ్బులు దాచుకుంటు న్నాడు. మర్చిపోయావేమో?"

"అవునుకదూ! ... ఇప్పటికి మొత్తం ఎంతయిందీ?"

అడిగిందావిడ భర్త కుర్చీపక్కనే ఉన్న చాపమీద పడుం వాలుస్తూ.

"రెండు వందల డెబ్బయి దాటింది... మూడు వందలు పూర్తయ్యాక తిరుపతి వెడతాడట!... వాళ్ళమ్మకి జబ్బు తగ్గిపోయి మళ్ళీ లేచి తిరిగితే తిరుపతిలో జుట్టు



## వైద్యం


"ఆ మధ్య రాత్రిళ్ళు పీడకలలేవో వస్తున్నాయి. పిశాచాలు, దెయ్యాలు కనబడుతున్నాయిఅన్నావు. మరి ఇప్పుడెలావుంది? భూత వైద్యుణ్ణి ఎవర్నయినా సంప్రదించావా?" అడిగాడు శంకరప్ప.

"లేదు ఇప్పుడు బానే వుంది నాకు. మా ఆవిడ ఫోటో తలకింద పెట్టుకుని నిద్ర పోతున్నాను" అవేవీ కలలోకి రావడంలేదు" చెప్పాడు నాగప్ప.

—శ్రీ శారద (అమలాపురం)

పెళ్ళి

Ramakrishna



ఇస్తానని వెంకన్నకి మొక్కుకున్నాట్ట! ..."

"వెధవకి అమ్మంటే ప్రాణం ...! ఇంతకీ వాళ్ళమ్మకి జబ్బు తగ్గిందటా?"

"ఏమో... అసలు జబ్బేమిటో తెలిస్తేగా? ఎప్పుడో మొన్నసో ఆసుపత్రికి తీసుకువెళ్ళాడట ... వాడే చెప్పాడు!"

"పోనీ ఆ తక్కువ డబ్బేదో మీరు వేసి ఇచ్చేయకూడదూ? ... ఆ మొక్కుకాస్తా తీర్చుకొస్తే, వాళ్ళమ్మ జబ్బు తగ్గుతుందేమో?"

"అదీ అయింది ... నేను ఇస్తానంటే ససేమిరా వీల్లేదన్నాడు ... వాడి స్వార్జితంతోనే వెడతాడట!" చెప్పాడు శివరామయ్య.

"పుట్టింది తక్కువ కులంలో అయినా వాడి బుద్ధులు మాత్రం గొప్పవి... కదూ?" అడిగింది పార్వతమ్మ క్షణం తర్వాత.

కానీ శివరామయ్య ఆ మాటలు వినిపించుకోలేదు ... కళ్ళు మూసుకుని ఆలోచిస్తున్నాడు ... ఆ ఆలోచనల కళ్ళ ముందు సుందరమే కన్పిస్తున్నాడు.

* * *

ఫిబ్రవరి పదమూడో తేదీ... అర్ధరాత్రి పన్నెండు గంటల వేళ...

ఏదో అలికిడయితే, కళ్ళు తెరిచిచూశాడు శివరామయ్య. ఎవరో ఇద్దరు మనుషులు లోపలకు వస్తున్నారు. వాళ్ళ చేతుల్లో నల్లటి తాళ్ళున్నాయి... విరబోసుకున్నట్టుగా జుట్టు... ఎర్రటి అగ్నిగోళాల్లా కళ్ళూ... నల్లగా, లావుగా, వికృతంగా కనిపిస్తున్నారు.

అటూ ఇటూ చూస్తూ, వాళ్ళు నెమ్మదిగా పార్వతమ్మ దగ్గరకు వచ్చారు. ఆమె చేతుల్నీ కాళ్ళనీ – నల్లతాళ్ళతో కట్టేశారు... ఇద్దరూ ఏదో మాట్లాడుకున్నారు... వాళ్ళ భాష ఏమిటో శివరామయ్యకి అర్థం కావడంలేదు... అయోమయంగా చూస్తున్నాడు.

ఈలోగా వాళ్ళిద్దరూ పార్వతమ్మను భుజాలమీదకు ఎత్తుకున్నారు. శివరామయ్యకు పరిస్థితి అర్థమవుతోంది... తన భార్యను తన పార్వతిని యమభటులు తీసుకుపోతున్నారని గ్రహించాడు.... ఎలాగో బలవంతాన గొంతు పెగల్చుకుని 'పార్వతీ' అని అరిచాడు...

అంతే....!

శివరామయ్యకి కల చెదిరిపోయి, మెలకువ వచ్చేసింది... ఒక్క ఉదుటున లేచి కూర్చున్నాడు. ఒళ్ళంతా చెమటతో తడిసిపోయింది... భయంగా పక్కకు చూశాడు... మంచంమీద పార్వతమ్మ కనిపించింది...

"హమ్మయ్య!" తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"పీడకల!" అనుకున్నాడు.

స్విచ్ వేసి పక్కన టీపాయ్‌మీద ఉన్న రాగిచెంబులో మంచినీళ్ళు తాగేడు... మళ్ళీ పడుకోబోతూ అప్రయత్నంగా భార్యవైపు చూశాడు...

అలా చూసిన శివరామయ్య గుండె ఝల్లుమంది...

పార్వతమ్మ నిద్రపోవడం లేదు. కళ్ళు తెరచి దీనంగా భర్తవైపే చూస్తోంది. శ్వాస పీల్చుకోవడానికి ఎంతో ప్రయాసపడుతోంది. మాట్లాడడం చేతకానట్టుగా మంచినీళ్ళు కావాలని చేత్తోనే సంజ్ఞ చేసింది.

గబగబా ఆమెకు మంచినీళ్ళు అందించాడు...

కానీ... ఆ నీళ్ళు ఆమె గొంతు దిగడం కష్టమైంది.

అప్పటికే ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఆశ చావక శివరామయ్య డాక్టర్ని తీసుకొచ్చినా చనిపోయిన పార్వతమ్మ బతికిరాలేదు.

తెల్లారేవరకూ 'షాక్' నుంచి తేరుకోలేకపోయాడు శివరామయ్య... తేరుకున్న తరువాత దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు.

చుట్టుపక్కల వారంతా వచ్చారు. ఆ వయసులో శివరామయ్యకి వచ్చిన కష్టానికి జాలిపడ్డారు. ఎవరో పెద్దమనిషి సుందరం అడ్రస్ తీసుకుని పోస్టాఫీసుకు వెళ్ళి టెలిగ్రాం ఇచ్చి వచ్చాడు.

నలభై ఏళ్ళు తనకు తోడుగా, నీడగా ఉంటూ వచ్చిన భార్య హఠాత్తుగా మరణించిందనే బాధకంటే చివరిసారిగా సుందరాన్ని చూడాలన్న ఆమె కోరిక తీరలేదనే బాధ ఎక్కువైంది శివరామయ్యకి.

అసలు ఆమెకు సుస్తీ చేసి మంచం ఎక్కిఉంటే కొడుకుని అర్జంటుగా రమ్మనమని టెలిగ్రాం ఇచ్చేవాడే!... కానీ ఊహించకుండా అంతా జరిగిపోయింది.

నిజమే...

'మరుక్షణంలో ఎదురయ్యే విపత్తు ఎలా ఉంటుందో మనిషి ఊహించలేడు కదా! సూర్యచంద్రులు ప్రకృతికి కాపలా ఉన్నట్టే ప్రాణమూ, మృత్యువూ మనిషికి కాపు కాస్తుంటాయి. వెన్నెల చల్లదనంలో ప్రాణానికి హాయి కలిగినట్టు మృత్యువు కౌగిట్లో మనిషికి సేద తీరుతుంది... గూటిలోని రామచిలుకలా లోలోపల ఎక్కడో ప్రాణం పదిలంగా ఉంటే భయపెట్టే రాక్షసిలా మృత్యువు వెన్నంటి వెనకనే ఉంటుంది!... పంజరంలోంచి ప్రాణం ఎగిరిపోగానే, పొంచిఉన్న మృత్యువు మనిషిని అటగా ఆక్రమించుకొంటుంది... ఎన్నో ఏళ్ళకు సరిపడే ఆశల్ని గుండెల్లో పెంచుకునే మనిషి మరుక్షణం ఏం జరుగుతుందో ఎందుకు తెలుసుకోలేకపోయాడో!'

భార్యా వియోగంవల్ల కలిగిన బాధలోంచి శివరామయ్య ఆలోచనలు ఆ రకమైన వేదాంతంవైపూ, వైరాగ్యంవైపూ పరుగులు తీస్తున్నాయి.

కొడుకు రాకకోసం ఎదురుచూస్తూ, ఆ రోజంతా పార్వతమ్మ భౌతికదేహాన్ని అలాగే ఉంచవలసి వచ్చింది... మర్నాడు బారెడు పొద్దెక్కినా సుందరం వచ్చేజాడ కనిపించకపోయేసరికి – బంధుమిత్రుల ఒత్తిడివల్ల శివరామయ్యే భార్య భౌతికకాయానికి దహనసంస్కారాలు చేశాడు!

ఆ పదిరోజులూ, తన పని వదిలేసి, ఆ ఇంట్లోనే ఉండి పోవాల్సివచ్చింది కిష్టిగాడికి... చిన్నాచితకా పనులు ఏవైనా అవసరం వస్తే బజారుకు పరిగెత్తి వాటిని తీసుకురావడం, వచ్చిన బంధు మిత్రులందరికీ స్నానాల ఏర్పాట్లు చూడడం వంటి పనుల్తో క్షణం తీరికలేకుండా కనిపించేవాడు.

అప్పుడప్పుడు శివరామయ్య ఒక్కడూ, తన గదిలో కూర్చుని కన్నీరు పెట్టుకోవడం కనిపిస్తే — వాడి లేతమనసు అల్లాడిపోయేది. వెంటనే ఆయన దగ్గరకు



## బేరర్

సచ్చిదానంద, అచ్యుతానంద క్లబ్బుకి వెళ్లారు. పీకలదాకా తాగారు. ఇంతలో బేరర్ వచ్చి బిల్లిచ్చాడు.


"అచ్యుతా! బేరర్ అంటే అర్థమేమిటి?" అడిగాడు సచ్చిదానంద.

"భరించువాడని..." చెప్పాడు అచ్యుతానంద.

"మరయితే మనం ఇంకా ఇక్కడెందుకు! పద వెళదాం" అన్నాడు సచ్చిదానంద లేస్తూ.

జి.నాగరాజు (అనంతపురం)

## మెడిసన్



వెళ్ళేవాడు...

"ఏడవకండి బాబూ! పైనున్న అమ్మగోరు బాదపడతారు!" అనేవాడు.

ఆ మాటకు శివరామయ్య మనసులో ఉండే ఆవేదనంతా మటుమాయమైపోయేది... మళ్ళీ మరుక్షణంలో, తన కొడుకునించి అలాంటి ఓదార్పు ఇంకా దొరకలేదనే ఆలోచన వచ్చి మరింత దిగులు పడేవాడు.

శివరామయ్యకి అంత ధైర్యం చెప్పినా వెంటనే పెరట్లో మామిడిపక్కకు వెళ్ళి కరువుతీరా ఏడ్చేవాడు కిష్టిగాడు...

* * *

ఫిబ్రవరి పదిహేడో తేదీ ఉదయం ఎనిమిదిగంటల వేళ...!

పెరట్లోకి వచ్చిన కిష్టిగాడు మామిడిపక్కన రాటకు కట్టేవున్న ఆవునీ, దానిపక్కనే ఉన్న లేగదూడనీ చూసి ఆశ్చర్యపోయాడు.

"అయ్యగోరు ఆవుని కొన్నారా?" అని అడిగాడు పక్కనే ఉన్న పనిమనిషిని.

"అవును! నిన్నరేత్రి కొనుక్కొచ్చారు!" – చెప్పింది పనిమనిషి.

"బలే బావుంది – రోజూ ఆవుకి పాలు తీయచ్చు ఎంచక్కా!" అన్నాడు కిష్టిగాడు దాని తల నిమురుతూ.

"అది ఇంట్లో ఉండేది కాదురా!... నాలుగయిదురోజుల్లో దాన్ని బాపనయ్యకి దానం ఇచ్చేత్తారు."

"దానమా? ఎందుకూ?"

"ఎందుకేట్రా వెర్రిమొగమా? అమ్మగారు పోయారుగా... అందుకనీ ఆరి పేరుమీద దానం సేత్తే బోలెడంత పున్నెం... అమ్మగోరు తిన్నగా సొరగానికి ఎల్లిపోతారు."

ఏదో అర్థం చేసుకునేటందుకు ప్రయత్నిస్తూ అలాగే ఆలోచిస్తూ ఉండిపోయాడు కిష్టిగాడు...

* * *

ఫిబ్రవరి ఇరవై ఏడో తేదీ... రాత్రి తొమ్మిదిగంటలవేళ..!

సింగపూర్ జేవ్స్ట్రీట్‌లో ఆకాశాన్నంటే ఆల్బర్ట్ టవర్స్ ముందు ఎర్రరంగు డాట్సన్ కారు వచ్చి ఆగింది...

తెల్లటి సఫారీ డ్రెస్సులో వున్న డాక్టర్ సుందరం కారుదిగి లిఫ్ట్‌వైపు వస్తూంటే వాచ్‌మన్ హిచ్‌కీ, ఎప్పటిలా సెల్యూట్ చేశాడు. అతన్ని అంతగా పట్టించుకోకుండా గబగబా ముందుకు నడిచి లిఫ్ట్‌లో, తనఫ్లాట్ చేరుకున్నాడు. బజర్‌నొక్కగానే రమ్య తలుపు తీసింది.

"పింటూ ఎక్కడా!" లోపలకు వచ్చి బట్టలు మార్చుకుంటూ అడిగేడు సుందరం.

"పక్కవాళ్ళ బేబీ, వీడియోలో 'జాస్' చూద్దాం రమ్మంటే వెళ్లింది"

"ఏనీ లెటర్స్!"

"మీ నాన్నగారు రాశారు?" కవరు తెచ్చి భర్తకు అందించింది.

దాన్ని, పక్కనేవున్న టీపాయ్ మీద పెట్టి, హేంగర్‌ని తగిలించి వున్న నైట్‌గౌన్ తీసి తొడుక్కున్నాడు సుందరం... బాత్‌రూంలోకి వెళ్ళి ముఖం కడుక్కుని వచ్చాడు.

ఈలోగా డిన్నర్ రెడీ అయింది.

డైనింగ్ టేబులు ముందు కూర్చున్నాక తండ్రిరాసిన వుత్తరం తీసి చదువుకున్నాడు.

"ఏం రాశారూ!" అడిగింది రమ్య.

"అమ్మ పోయిందని టెలిగ్రాం ఇచ్చినా నేను వెళ్ళనందుకు ఆయన మాట ఎలావున్నా ఊళ్ళో నలుగురూ నాలుగు రకాలుగా అనుకున్నారట!"

నిజమే మరి? కన్నతల్లిపోయినా మీకు బాధ లేకపోయింది?" నిష్ఠూరంగా అంది రమ్య.

"బాధపడి మాత్రం ఏం చేయగలం చెప్పు!... అసలు 'డెడ్‌బాడీ' వుండగానే వెళ్ళి వుండాల్సింది... వీలుపడలేదు... ఇక ఎప్పుడు వెళ్ళినా ఒకటే?" వైద్యవృత్తి తెచ్చిపెట్టిన మొండితనమో, లేక ఎన్నో మరణాల్ని కళ్ళముందు చూసిన అనుభవమో – సుందరం చేత ఆ మాటలనిపించింది.

"అత్తయ్యగారు లేని లోటు అందరికంటే ఆయన్నే ఎక్కువ బాధిస్తుందండీ!... ఈ సమయంలో మావయ్యగార్కి ధైర్యం చెప్పవలసింది మీరే!" – బాధ్యతను గుర్తుచేసింది రమ్య.

"నాన్నకి ధైర్యం చెప్తూ ఉత్తరం రాశానుగా?... అమ్మపేరు మీదుగా ఏదైనా ఓ సత్కార్యం చెయ్యమని పాతికవేలు పంపించాను. మనకి మరో బేబీ పుడితే అమ్మపేరు పెట్టుకోవాలని కూడా డిసైడ్ చేసుకున్నాను... ఇంతకంటే నేనింకేం చేయగలను చెప్పు!" నిస్సహాయంగా అడిగాడు సుందరం.

అతనివైపు వింతగా చూస్తూండి పోయింది రమ్య...?

* * *

మార్చి పదో తేదీ... ఉదయం పదిగంటల వేళ...!

ఏలూరు పవర్‌పేటలో పార్వతీ నిలయం–చైతన్య రహితంగా, కళావిహీనంగా, మూర్తీ భవించిన శోక దేవతలా కనిపిస్తోంది...

వసారా గుమ్మంలో, వాలుకుర్చీలో పడుకుని, వీధి వైపే చూస్తున్నాడు శివరామయ్య.

పోస్ట్‌మాన్ వెళ్ళిపోయాడు.

"ఈ రోజు కూడా సుందరం దగ్గర్నించి ఉత్తరం రాలేదు"– అనుకున్నాడు.

ఇదివరకయితే తన బాధల్నీ, ఆలోచనల్నీ భార్యకు చెప్పుకునే అవకాశం వుండేది. ఆవిడ పోయిన తర్వాత ఎక్కువగా తనలో తనే కొంచెం గట్టిగానే మాట్లాడుకోవటం అలవాటు చేసుకున్నాడు.

రోడ్డుకి అవతల నిద్రగన్నేరు చెట్టు దగ్గరకు దృష్టిని సారించాడు... అక్కడ ఖాళీగా వుంది, తన మనసులా.

'కిష్టిగాడు ఎందుకు రావటంలేదో?'– అనుకున్నాడు కళ్ళు మూసుకుని.

భార్య పోయిన తర్వాత దాదాపు ఇరవై రోజులు తన





లక్ష్మి

తెలుగు టీచర్ పాఠం చెబుతోంది.

"శ్రీనూ. లక్ష్మీదేవిని ఎన్ని, విధాలుగా పూజిస్తారో చెప్పు?" అడిగింది టీచర్.

"భాగ్యలక్ష్మి, ఆంధ్రలక్ష్మి, బీహార్ లక్ష్మి, భారతలక్ష్మి" చెప్పాడు శ్రీను

బి.నాగకుమారి (హైదరాబాద్)



తోటే తన ఇంట్లో ఒకడిగా తిరిగాడు... తనకు బాగా దగ్గరయ్యాడు... అందుకే ఈ మధ్య వాడు కనిపించక పోయేసరికి ఆ లోటు కొట్టవచ్చినట్టు కనిపిస్తోంది...

"ఎక్కడికి వెళ్లాడో?... ఇక మిగిలిపోయిన కూరలూ, పప్పుళ్లూ ఇచ్చి పంకరించే దిక్కు ఈ ఇంట్లో లేదనుకుని దుకాణం మరో చోట పెట్టుకున్నాడేమో?" అనుకుంటున్నాడు మళ్లీ.

సరిగ్గా అప్పుడే "నాన్నగారూ!" అన్న పిలుపు వినిపించింది... ఆ పిలుపుతో మనసు పులకరించినట్టయి, మగతగా మూసుకు పోతున్న కళ్ళను బరువుగా విప్పి చూశాడు శివరామయ్య...

ఎదురుగా కనిపించింది సుందరం కాదు... కిష్టిగాడు!... అప్పుడని పించింది వాడు పిలిచింది 'నాన్నగారూ' అనికాదు 'బాబుగోరూ' అని!...

"ఏరా... వచ్చావా?" అన్నాడు భ్రమలోంచి తేరుకుని.

అంతలోనే వాడు గుండు చేయించుకుని వున్న విషయాన్ని గమనించి అడిగాడు వెంటనే

"ఇన్నాళ్లూ కనిపించకపోయే సరికి ఏమై పోయావో అనుకున్నాను... తిరుపతి వెళ్లొచ్చావన్న మాట! వెరీ గుడ్... ఆ చింపిరి జుట్టు తీయించేసి గుండు చేయించుకుంటే ఎంత బావున్నావో తెలుసా?... అవునూ నా దగ్గర డబ్బు దాచుకున్నావ్‌గా?... మరి తీసుకువెళ్ళలేదే?..."

"వాటి కోసమే వచ్చాను బాబూ!... నేను కూడా 'గోదానం' వెయ్యాలి!" అన్నాడు కిష్టిగాడు తలవంచుకుని.

ఆమాట వినగానే త్రుళ్ళి పడ్డాడు శివరామయ్య...

హఠాత్తుగా కుర్చీలోంచి లేచి, కిష్టిగాడి దగ్గరగా వచ్చా డు.

"ఏమిట్రా?... ఏమిటి నువ్వంటు న్నది?...అంటే..."

కిష్టిగాడు ఏడుస్తున్న సూచనగా ఎక్కిళ్ళ వస్తున్నాయి.


మరింత దగ్గరగా వచ్చి, వాడి భుజం మీద చేయి వేసి, మరోచేత్తో వాడి తలను పైకెత్తి కళ్ళల్లోకి చూశాడు శివరామయ్య.

ఆ కళ్ళల్లో కన్నీరు కోటి గోదావరులై సుడులు తిరుగుతోంది...

అంతే!

ఒక్కసారిగా వాణ్ణి తన దగ్గరగా లాక్కుని గట్టిగా కౌగలించుకున్నాడు... ఆ గాఢ పరిష్వంగంలో వున్నది సుందరమేనేమోనన్న అనుభూతికి క్షణంసేపు లోనయ్యాడు శివరామయ్య!!

*



స్లో

"గోడ గడియారానికి మేకు గట్టిగా కొట్టండి అంటే వినలేదు. అది పూడి క్రింద పడింది. కొంచెం ముందుపడితే నా నెత్తి పగిలి వుండేది" అంది పరంజ్యోతి.

"ఆ పెధవ గడియారం ఎప్పుడూ స్లోయే" వెంటనే అన్నాడు కాంతారావు.

శ్రీ శారద (అమలాపురం)


జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా



బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్
మీ జీవనశైలికి వన్నె తెస్తుంది.




ఉచితం!

"హౌ టు లుక్ స్మార్ట్ అండ్ ఫీల్ కాన్ఫిడెంట్" అన్న మా చిన్న పుస్తకం కోసం వ్రాయండి. జాడీ మూత లోపలి కార్క్‌తోపాటు 70 పైసల స్టాంపు జతపరిచి, ఈ క్రింది చిరునామాకు పంపండి.

హెచ్. ఎమ్. ఎమ్. లిమిటెడ్. డిపార్ట్‌మెంట్
ABW, 1 జై సింగ్ రోడ్, న్యూ ఢిల్లీ-110001

OBM/5829Tel